# నెల్లూరుని గ్రీన్ సిటీగా చేస్తాం: విజయసాయిరెడ్డి



**నెల్లూరు రూరల్,మార్చి 29:ప్రభాతవార్త,** సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్ ను ఎంపీ గా నన్ను గెలిపించుకుంటే నెల్లూరు సిటీని గ్రీన్ సిటీగా మారుస్తానంటూ ఎన్నికల ప్రచారంలో విజయసాయిరెడ్డి ప్రజలకు వాగ్దానం ఇచ్చారు.నెల్లూరు నగరంలోని 5వ డివిజల్లో ఆయన రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్ రావు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రోడ్ షో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన అన్నారు.14 ఏళ్ల పరిపాలన చేసిన టిడిపి ప్రభుత్వం చేయలేని ఎన్నో సంక్షేమ పథకాలు ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చామని ఆయన అన్నారు.ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా వాళ్ళ ఇంటర్ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి.ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు.ఎన్నికలవేళ టిడిపి అభ్యర్థి నారాయణ నేనే నెల్లూరు సిటీని అభివృద్ధి చేసే అన్ని అబద్దాలు చెబుతున్నారని ఆయన మాటలు నమ్మొద్దని ప్రజలకు తెలిపారు.విద్యును వ్యాపారం చేస్తున్న వేల కోట్ల సంపాదిస్తున్న నారాయణకు ఎమ్మెల్యే అవడం అవసరమా అని ఆయన ఎద్దేవా చేశారు.సిటీ అభ్యర్థిగా మన ఖలీల్ ని గెలిపిస్తే ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు విశేష సేవలు అందిస్తారని ఆయన తెలిపారు.ఐదో డివిజన్లో నాయకులు వైయస్సార్సీపి అభిమానులు ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల్నికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్,ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించి ఇద్దరినీ ఆశీర్వదించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ వేసవి జాగ్రత్తలను పాటించండి:మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 29,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి కాలం లో రోజురోజుకు వాతవారణం వేడె క్కుతున్న కారణంగా ప్రజలంతా తగిన జాగ్రత్తలు పాటించాలని,ముఖ్యంగా చిన్నారులు తమ తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే వేసవి సెలువులను గడపాలని నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం ఒక ప్రకటణలో సూ చించారు.ప్రతిఒక్కరూ రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలని,ఒంటికి వదులుగా ఉండే దుస్తులు మాత్రమే ధ రించాలని తెలిపారు.ఎండలో ప్రయాణించే వారు గొడుగు,హెల్మె ట్,గ్లౌజ్‌లు తప్పనిసరిగా వాడాలని సూచించారు.సాధ్యమైనంత వరకూ ఎండఎక్కువగా ఉండే సమయాల్లో బయటకు వెళ్లకుండా ఉంటే మంచిదని అభిప్రాయపడ్డారు.తీసుకునే ఆహారంలో తగినంత ఉప్పు,నీరు ,పోషక విలువలు ఉండేవిధంగా చూసుకోవాలని తెలియజేశారు.తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని కొంచెం కొంచెంగా తీసుకోవాలని,విలువైన పోషకాలుండే పుచ్చకాయ,ద్రాక్ష,కర్బూజ లాంటి పండ్లరసాలను ఎక్కు వగా భుజించాలని కోరారు.వీలును బట్టి పధ్యమధ్యలో చల్లని మజ్జిగా,కొబ్బరి నీరు తాగడం మరింత మంచిదని పేర్కొన్నారు.వేసవి తీవ్రతను గుర్తించి నగరపాలక సంస్థ అధికారులు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని మేయర్ సూచించారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవ పార్టీ టీడీపీ



**నెల్లూరు మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు అన్నారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీద రవిచంద్ర, అబ్దుల్‌అ జీజ్‌ల ఆధ్వర్యంలో, ఆ కార్యాలయంలో టీడీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం భారీ కేకును కట్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి ఆకలి కేకలు, రైతన్నల ఆవేదన చూసని ఎన్టీఆర్ చలించిపోయి కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీనవర్గాలను ఆదుకునేందుకు కంకణం కట్టుకుని పార్టీ పెట్టడం జరిగిందన్నారు. ఆనాటి నేటి వరకు వారి అభ్యున్నతే ధ్యేయంగా చంద్రబాబు, లోకేష్‌లు కృషి చేస్తున్నారన్నారు. ప్రాంతీయ పార్టీలను కూటమిగా ఏర్పాటుచేసి కాంగ్రెస్ పార్టీకి ఎదురొడ్డిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, యూపీఏ ఊదైనా, నేటీ ఎన్డీఏ అయినా 42 ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఒడిదుడుకులను అధిగమించి, చంద్రబాబు, లోకేష్‌ల ఆధ్వర్యంలో ముందుకెళ్తోందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ చేతకాని తనంతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడమే కాకుండా, ప్రభుత్వ, ప్రైవేటు రంగ వ్యవస్థలు నిర్వీర్యం చేశాడని, దీంతో బడుగు, బలహీనవర్గాలు ఇంకా వెనుకబడిపోయాయన్నారు. వారు ఆర్థికంగా అభివృద్ధి రావాలంటే, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజారంజక పాలనకోసం నాంది పల కాలని, టీడీపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపాక రమేష్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, పనబాక భూలక్ష్మి, దొడ్డపనేని రాజానాయుడు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పని చేసే వారికి పట్టం కట్టండి : మంత్రి కాకాణి



**వెంకటాచలం మార్చి 29 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో నిత్యం ప్రజల్లో ఉండే అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీఠ వేసిన నియోజక వర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించిన వారికి అలోచించి ఓటు వేయాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచించారు. మండల పరిదిలోని పూడిపర్తి,ఎగువమిట్ట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సిద్దం సభలో మంత్రి కాకాణి పాల్గోన్నారు.అనంతరం అయన మాట్లడుతూ కరోనా కష్ట కాలంలో ప్రతి గ్రామంలో పర్యటించి రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా 4 కోట్ల రూపాయలతో ప్రతి ఇంటికి సరుకులు అందజేశామన్నారు.ఓటు వేసే మందు ప్రజలు బాగా అలోచించాలన్నారు,ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి వాటిని విష్మరించడం చంద్రబాబు నైజం అన్నారు.ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరిగిందన్నారు.పూడిపర్తి గ్రామంలో గిరిజలలకు ఇళ్ల స్థలాలు అందజేసి ఇళ్లు నిర్మిం చామన్నారు.మూడువ సారి అలోచించి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని సూచిం చారు.పూడిపర్తి గ్రామంలో మంత్రి కాకాణి ఘనంగా మంగళ హారతీతో ప్రజలు నాయకులు స్వాగతం పలికారు.ఈకార్యక్రములో సర్పంచ్ డక్కలి శ్రావణి,ఎగువమిట్ట సర్పంచ్ శ్రీనివాసులు,నాయకులు సుదాకర్‌రెడ్డి,వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి,మండల కన్వీనర్ మోహన్‌నాయడు,జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య తదితరులు పాల్గోన్నారు.

## పునీత ఆంటోని చర్చిలో శిలువ మోసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు టౌన్,మార్చి 29, ప్రభాతవార్త** పవిత్ర గుడ్‌ఫ్రైడే సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్ ఫతేఖాన్ పేటలోని పునీత ఆంటోని చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో నెల్లూరు పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొ న్నారు. క్రైస్తవులకు అతి పవిత్రమైన గుడ్‌ఫ్రైడే రోజు పునీత ఆంటోని చర్చిలో పాల్గొనడం నా అదృష్టం అని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సర్వ సృష్టికర్త, మహోన్నతలైన ఏసుక్రీస్తును శిలువ వేసిన సందర్భంగా గుడ్‌ఫ్రైడే కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులందరూ జరుపుకోవడం అందులో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దుర్మార్గులను కూడా క్షమించిన కరుణాయముడు క్రీస్తు అని అందుకే ఆయన యుగకర్త అయ్యారని, సాటి మనిషిని ప్రేమించడం బలహీనులకు అండగా నిలవడం కన్నా ఉత్తమమైన ధర్మం లేదన్న క్రీస్తు సందేశాన్ని ఈ గుడ్‌ఫ్రైడే సందర్భంగా మననం చేసుకుందాం అన్నారు. నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## చెక్‌పోస్టులో నగదు పట్టివేత



**ఉలవపాడు, మార్చి 29, ప్రభాతవార్త:** ఉలవపాడు మండలంలోని మన్నేటికోట చెక్ పోస్టు వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక లక్షా 23 వేల రూపాయలు నగదును సీఐ నఫీజ్ భాష ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. ఆ నగదును ఫ్లైయింగ్ స్క్వాడ్ సీహెచ్ కోటేశ్వరరావుకి అప్పచెప్పారు. కార్తీక్ అనే వ్యక్తి రసీదులు, పత్రాలు, ఆధారాలు లేకుండా ఒంగోలు నుంచి తిరుపతికి నగదు తీసుకెళ్తున్న నగదును కోటేశ్వరరావు స్వాధీనం చేసుకుని నెల్లూరు ట్రెజరీకి అప్పచెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో పి.శ్రీనివాసరావు, షేక్ రషీద్, కే.రాఘవేంద్ర, షేక్ ఖాదర్‌భాష, ఎం.శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# కావలి ఎమ్మెల్యే అరాచకాలపై మండిపడ్డ చంద్రబాబు





**కావలి, మార్చి 29 ప్రభాతవార్త** కావలి కాళకేయుడు వైసిపి అభ్యర్ధి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అని, వీడొక వింత జీవి, పరాన్న జీవి అంటూ కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అరాచకపాలనపై టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. కావలి పట్టణ ట్రంకురోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అశేష జనవాహిని మధ్య జరిగిన ప్రజాగళం సభలో నారా చంద్రబాబునాయుడు మాట్లాడారు. ఈ వింత జీవికి సరైన మొగోడు మన టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి అని చంద్రబాబు కితాబు ఇచ్చారు. కావలిలో అవినీతి, అరాచకాలు చేస్తున్న వ్యక్తి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఇక్కడ ఏది రిజిస్ట్రేషన్ చేయాలన్నా ఈ ఎమ్మెల్యేకు కమీషన్ ముట్టజెప్పాల్సిందేనన్నారు. రియల్ ఎస్టేట్ వేసినా, ప్లాట్లు అమ్మినా ఆయనకు కమీషన్ ఇవ్వాల్సిందేనన్నారు. గ్రావెల్ మాఫియాగా ఈ ఎమ్మెల్యే గణితికెక్కాడన్నారు. ఎక్కడ లేఅవుట్లు వేసినా అక్కడ గద్దలా వాలిపోయి కమీషన్లు గుంజుతాడన్నారు. చేపల చెరువుకు సంబంధించి కరుణాకర్ అనే వ్యక్తిని ఈ ఎమ్మెల్యే పొట్టనపెట్టుకున్నాడన్నారు. ఆ దళిత కుటుంబాన్ని నారా లోకేష్, బీద రవిచంద్రలు ఆదుకున్నారన్నారు. ఈ ఎమ్మెల్యేకు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిందన్నారు. ఆయన అరాచకాలకు వడ్డీతో చెల్లిస్తామన్నారు. అమృత పథకం పైలాన్‌ను ధ్వంసం చేశారన్నారు. ఈ సంఘటనపై రానున్న టిడిపి ప్రభుత్వంలో కేసులు పెడతామన్నారు. పేదోడికి అన్నం పెట్టే అన్నా క్యాంటిన్ దారాదత్తం చేశారన్నారు. కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి కుటుంబానికి అండగా వుంటామన్నారు. కావలి రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేస్తామన్నారు. కావలి పట్టణ, నియోజకవర్గంలోని మౌళిక సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధి చేస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎయిర్‌పోర్టు, రామాయపట్నం పోర్టులు పూర్తి చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిని, ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై పోటీ చేసే విజయసాయిరెడ్డి పనికిమాలిన వ్యక్తి అన్నారు. ఈతను ఎ2గా వున్నాడన్నారు. అందుచేత విజయసాయిరెడ్డిని ఓడించాలన్నారు. జనసేన, బిజెపి, టిడిపి మూడు పార్టీల కలయికతో పోటీ చేస్తున్న అభ్యర్ధులందరిని గెలిపించాలన్నారు. ఈ జనాన్ని చూస్తుంటే నాకు ఎటువంటి అనుమానం లేదని కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు గెలిచేశారన్నారు. దాదాపు చంద్రబాబు గంట పాటు మాట్లాడి జనాన్ని కేరింతలు కొట్టించారు. ఆయన హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 2.45 గంటలకల్లా కావలికి వచ్చారు. 4.15 గంటలకు ప్రజాగళం సభకు విచ్చేశారు. 5.30 గంటల వరకు మాట్లాడారు. ఈ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ కావలికి ఎప్పుడు చంద్రబాబు వచ్చినా జనం నీరాజనం పలుకుతారన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి అరాచకాలపై ధ్వజమెత్తారు. కావ్య కృష్ణారెడ్డిని, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. యువతకు పెద్దపీట వేస్తారన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడతారన్నారు. కృష్ణారెడ్డిని, తనను గెలిపిస్తే సేవ చేసుకుంటామన్నారు. టిడిపి, బిజెపి,జనసేన కావలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావ దినోత్సవం, గుడ్‌ఫ్రైడే రెండు పండుగల సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలిలో అడుగుపెట్టడం మనందరి అదృష్టమన్నారు. కావలిని కనకపట్నం చేసేందుకు ఎయిర్‌పోర్టు,రామాయపట్నం, ఫిషింగ్ హార్బర్లకు శంఖుస్థాపన చేసింది మన చంద్రబాబేనన్నారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు.గొప్ప పథకాలతో అభివృద్ధి చేసి అన్ని వర్గాలను ఆదుకుంటారన్నారు. తనను, వేమిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కావలి అవినీతి, అరాచక ప్రతాప్‌రెడ్డిని తరిమికొడదామన్నారు. ఈ సభలో టిడిపి నేత మాలేపాటి సుబ్బానాయుడు, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు,నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, మన్నవ రవిచంద్ర, జ్యోతిబాబురావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పాలనకే ప్రజల మొగ్గు : ఎమ్మెల్యే



**మర్రిపాడు,మార్చి29,ప్రభాతవార్త :** గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పాలన అందించి ప్రజల హృదయాల్లో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, మళ్ళీ జగన్ పాలనకే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మర్రిపాడు మండలం నందవంలో ఎమ్మెల్యే మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స్థానిక విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రెండు ప్రభుత్వాలు పాలన సాగించాయని గతంలో టిడిపి ప్రభుత్వం, ప్రస్తుతం వైసిపి ప్రభుత్వాలు అందించిన పాలనలో వ్యత్యాసాన్ని గమనించే ప్రజలు ఓటు వేయాలన్నారు. ప్రతిపక్ష ప్రభుత్వ హయాంలో దుస్థితిలో ఉన్న ప్రభుత్వ విద్యను ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి వచ్చాక విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు చేపట్టారని , దీంతో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగిందన్నారు. వైద్యంలో అనేక మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఇంటి వద్దకే వైద్యసేవలు అందించేలా ఏర్పాట్లు చేశారన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని 5నుంచి 25లక్షలకు పెంచారని, విలేజ్‌హెల్త్ క్లినిక్ ల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు పూర్తిగా అందుబాటులోకి వచ్చాయన్నారు. నందవరంలో సంక్షేమాభివృద్ధి కోసం 112కోట్లుప నిధులు అందజేశారని , గడపగడపకు మన ప్రభుత్వంలో 40లక్షలు అందజేశామన్నారు. గతంలో పర్యటించిన సమయంలో ఇంటి స్థలాలు ఊరికి దూరంగా ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని రానున్న రోజుల్లో ఆసమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో మిగిలిన సైడ్ డ్రైన్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సిమెంటు రోడ్లతోపాటు కాలనీలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయిస్తామని, రానున్న మన ప్రభుత్వంలో వీటన్నింటిని తప్పక పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నా మన్నారు. గతంలో పించను పొందాలంటే జన్మభూమి కమిటీలకు సలాములు కొట్టాల్సిన పరిస్థితి ఉండేదని, లేదంటే వారి పార్టీ జెండాను మోయాల్సిన పరిస్థితి ఉండేదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హతేప్రామాణికంగా పించన్లు మంజూరు చేశారని 2.5లక్షల కోట్లు సంక్షేమానికే అందజేశారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగేందుకు వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలంతా మళ్ళీ ఆదరించాల్సిన అవసరం ఉందని ఓటు అడిగే హక్కు వైసిపికి మాత్రమే మానిఫెస్టోలో ప్రకటించిన నే99శాతం హామీలను నెరవేర్చి మళ్ళీ ధైర్యంగా ఓటు అడుగుతున్నామన్నారు. చంద్రబాబు నాయుడు ఒక్కడే జగనన్నను ఎదుర్కోలేక పొత్తులు పెట్టుకునేందుకు ఢిల్లీ పెద్దలను సినిమా యాక్టర్లను తీసుకొచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే మన పాలన ప్రజలకు ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవాలని తప్పకుంఆ రానున్న ప్రభుత్వంలో 175కు 175 స్థానాల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించేలా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం తెలుగుదేశంకే సాధ్యం



**వింజమూరు,మార్చి29,ప్రభాతవార్త :** అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం తెలుగుదేశంపార్టీకే సాధ్యమని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వింజమూరులో శుక్రవారం నిర్వహించిన ప్రజాగళం యాత్రలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఒక్క అవకాశమంటూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి నేడు జనాలను ఇబ్బంది పెడుతున్నాడన్నారు. రాష్ట్ర ప్రజలపై చెత్తపన్నులతోపాటు నిత్యావసర సరుకులు , కరెంటు బిల్లులు పెంచిన చెత్త ముఖ్యమంత్రి ని రానున్న ఎన్నికల్లో చెత్తలో కలపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజాగళం యాత్రకు హాజరవుతున్న జనాన్ని చూస్తుంటే రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కాకర్ల సురేష్ ఏర్పాటు చేసిన ప్రజాగళం ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ప్రజల్లో ని ఉత్సాహాన్ని చూస్తుంటే ఈదపా ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి తన బాధ్యత అన్నారు. ఇచ్ఛాపురం నుండి మంత్రాలయం వరకు ప్రజలు జగన్‌ను ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తన జీవితంలో ఇలాంటి ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజలను , ప్రజా సంఘాలను, ఉద్యోగ సంఘాలను అణగదొక్కిన ఘనత ఈ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అవినీతిపై ప్రశ్నిస్తే అక్రమకేసులు , చంపడానికియత్నాలు ,సిబిఐ ఎంక్వైరీలు వేసి లక్షలాదిమందిపై కేసులు పెట్టారన్నారు. వందలాది కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నాయన్నారు. బాబాయి గొడ్డలిపోటు కూడా ఆయనకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులకు రక్షణ లేకుండాపోయిందన్నారు. పేదల కోసం అన్న క్యాంటీన్‌లు పెడితే వైసిపి ప్రభుత్వం వచ్చి తొలగించి పేదల కడుపుకొట్టారన్నారు. టిడిపి హయాంలో 12లక్షల టిడ్కో ఇళ్ళు నిర్మిస్తే ఏ ఒక్కరికి ఇవ్వలేదన్నారు. పేదలకు ఇచ్చిన ఇళ్ళు, ఇళ్ళపట్టాలు చూస్తే ఆశ్చర్యం వేస్తుందన్నారు. ఎస్సీల పథకాలను రద్దు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బిసిలకు రాజ్యాధికారం చేసిన పార్టీ తెలుగుదేశమేనన్నారు. ఎన్నికల ముందు జనాలను తలనిమిరి నేడు 9సార్లు కరెంట్ చార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో పేదల ఆదాయం తగ్గిందని, జగన్ ఆదాయం పెరిగిందన్నారు. ఎన్‌టిఆర్ ప్రభుత్వంలో 12డియస్సీలు వేసి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారన్నారు. నేడు తెలుగుదేశంప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్6 పథకాలను అమలు చేస్తారన్నారు. ఆడబిడ్డ నిధికింద ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికి 15వేల రూపాయలు ఇస్తామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఏటా 15వేల రూపాయలు ఇస్తారన్నారు. మహిళలకు దీపం పథకం కింద ఏటా 3గ్యాస్ సిలిండర్‌లు ఉచితంగా ఇస్తారన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులకు ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణించేలా చేస్తామన్నారు. రైతన్నలకు పెట్టుబడి సాయం కింద ఏటా 25వేలు , గిట్టుబాటు ధర, సబ్సిడీలతోపాటు రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి 3వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామన్నారు. టిడిపి ప్రభుత్వంలో 200రూపాయలున్న వృద్ధాప్యపెన్షన్‌ను 2వేల రూపాయలకు పెంచిన ఘనత టిడిపిదేనన్నారు. నేడు టిడిపి అధికారంలోకి రాగానే 4వేల రూపాయలు ఇస్తామన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉందని ఈప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇంటింటికి కొళాయి కనెక్షన్ ఇవ్వడం ద్వారా రక్షిత మంచినీటిని అందిస్తామన్నారు. ఈప్రాంత ఎమ్మెల్యే అభ్యర్థిగా , నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ఇద్దరూ ప్రజా సేవకులేనన్నారు. కాకర్ల సురేష్ గడిచిన 2సంవత్సరాల నుండి ఈప్రాంత ప్రజలకు ఆరోగ్యరథం ద్వారా ఎంతోమందికి వైద్యసేవలు అందించారని, అన్నక్యాంటీన్ ద్వారా ఎంతోమంది ఆకలిని తీర్చాడన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మృధుస్వభావి, సేవా భావం ఉన్న వ్యక్తి అని ఇలాంటి వారిని గెలిపించుకుంటే జిల్లా ,నియోజకవర్గం ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.ఈ ప్రభుత్వం 12లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. మైనార్టీలకు న్యాయం చేసేది టిడిపినేనని గుర్తుచేశారు. టిడిపికి ఓటు వేస్తే విద్య, వైద్యం, సంక్షేమం తోపాటు రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఎన్నికల ప్రచారం మాంత్రికులు, దొంగలు మారువేషంలో వచ్చి ప్రజలను నమ్మించేప్రయత్నం చేస్తారని అలాంటి వారిని నమ్మవద్దన్నారు. మద్యం, నగదు కుమ్మరిస్తారని ప్రజల జీవితాలను నాశనం చేసేందుకు మరోదపా వస్తారని అలాంటివారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత సైనికుల్లా పనిచేసి జిల్లాలోని 7నియోజకవర్గాల్లోని టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అవినీతి, అరాచక పాలనను అంతం చేసేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలన్నారు. మెట్టప్రాంత రైతులను అన్ని విధాల తెలుగుదేశంపార్టీ ఆదుకుంటుందన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ , నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి, ప్రజల ఆరోగ్య సమస్యలను తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సంపదను సృష్టించి ప్రజల ఆదాయాన్ని పెంచుతామన్నారు. పెంచిన ఆదాయాన్ని పేదలందరికీ పంచుతామన్నారు. ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అధినాయకుడు కల్పిస్తానన్నారు. రానున్న 45రోజుల్లో రాత్రింబవళ్ళు ప్రతి ఒక్కరూ కష్టించి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు, జనసేన అధ్యక్షుడు , నియోజకవర్గంలోని 8మండలాల టిడిపి కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బుర్రాను కలిసిన మన్నేటికోట నాని అండ్ యూత్



**ఉలవపాడు, మార్చి 29, ప్రభాతవార్త :** కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్‌యాదవ్‌ను శుక్రవారం కందుకూరు వైసీపీ కార్యాలయంలో ఉలవపాడు మండలం మన్నేటికోట పంచాయతీకి సంబంధించిన అమ్మనబ్రోలు నాని అండ్ యూత్ మర్యాద పూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామని వారు ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు.

## వేమిరెడ్డి కోటారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరికలు



**అల్లూరు, మార్చి 29 ప్రభాతవార్త :** అల్లూరు వినాయ కనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో టిడిపి నెల్లూరు ఎం పిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోదరుడు వేమిరెడ్డి కోటారెడ్డి సమ క్షంలో శుక్రవారం గోగులపల్లి ప ంచాయతీకి చెందిన పుచ్చలపల్లి నిరంజన్, ఆయన అనుచరులు టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.గతంలో వైసిపి పార్టీ తరపున గోగులపల్లి పంచాయతీకి సర్పంచ్‌గా పోటీ చేసిన పుచ్చలపల్లి నిరంజన్ మూడు ఓట్ల తేడాతో టిడిపి పార్టీ చేతిలో పరాజయం పొందారు. ఈయన చేరికతో తెలుగుదేశం పార్టీకి గోగులపల్లిలో కొంత పట్టువస్తుందని టిడిపి నాయకులు తెలిపారు.అల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నేతలు ఊటు శ్రీకాంత్‌రెడ్డి, పెనుమల్లి శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో బిజేపి పదకాలను వివరించండి



**వెంకటాచలం మార్చి 29 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ మంజూరు చేసి ప్రతి పదకాలనికి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పోటోలు వేసుకొని ప్రచారం చేయడం దారుణమని తిరుపతి జిల్లా బిజేపి అదికార ప్రతినిది వెళ్ళపాళ్లెం సుబ్రహ్మ ణ్యంరెడ్డి తెలిపారు. వెంకటా చలంలో బిజేపి పార్టీ కార్యలయంలో మండల భాజపా అద్యక్షులు కుంచె శ్రీనివాసులు యాదవ్ ఆద్వర్యంలో విలేకర్ల సమా వేశము ఏర్పాటు చేశారు.అనంతరం అయన మాట్లడుతూ ఉచిత బియ్యం,ఉజ్వల గ్యాస్,ప్రధాన మంత్రి యోజన క్రింద పక్కా గృహలు,ముద్రయోజన వంటి అనేక పదకాలను కేంద్ర ప్రభుత్వ మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రదాన మంత్రి మోడికి గుర్తింపు లేకుండా రాష్ట్రంలో పధకాలు అందజేస్తున్నారని ఆరోపిం చారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపును అనుసరించాల్సి న విదివిదానాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర నవరత్నాలు పేర్లుతో అభివృద్ధి చేశామని,చెప్పుకుంటు రాష్ట్రంలో అవనీతి పేరిగిపోయి ందన్నారు. నిత్యవసర సరుకులు కరెంట్ బిల్లులు,పన్నులు బారం పెంచి పేదలను మోసం చేసిన ప్రభుత్వానికి ఎన్నకల్లో ప్రజలు బుద్ది చెప్పాలని పిలుపు నిచ్చారు.మండల అద్యక్షులు కుంచె శ్రీనివాసులు యాదవ్ అల్లూరు ప్రసాద్‌నాయ డు,ఆరు మూళ్ళ మురలీ,అసనపురం శ్రీనివాసులు,గోత్తల నరేష్ భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## నెల్లూరు పార్లమెంటుపైనే దళిత క్రైస్తవ యువనాయకుని కన్ను

### స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి ?



**ఉదయగిరి, మార్చి29,ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ నుండి యునైటెడ్ క్రిస్టియన్స్ ఆఫ్ ఇండియా (యుసిఐ) ఆంధ్రరాష్ట్ర యూత్ అధ్యక్షులు ఓబుళాపురం దేవానంద్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటితో గెలవకపోయినా 2లక్షల 70నుండి 2.80లక్షల ఓట్లు సాధించి జిల్లాలో క్రైస్తవుల శక్తిఎమిటో చూపిస్తామని సవాల్ విసిరారు.జిల్లాలో 3412చర్చీలు,5389మంది సేవకులున్నట్లు అందులో 769చర్చిలు కాపరులు యూసిఐలో సభ్యత్వం కలిగియున్నారని తెలిపారు.ఎన్నికల ప్రకటన వచ్చినా ఇప్పటివరకు క్రైస్తవుల గురించి మాట్లాడకపోగా ఎవరూ కూడా క్రైస్తవ నాయకులను,ఫెలోషిప్‌లను కాదని ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలోనే వారి దగ్గర చెంచాగిరి చేసేవారితోనే అన్ని పంపిణీలు జరుపుతూ క్రైస్తవనాయకులను అవమానిస్తున్నారని మాట్లాడారు.ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా జిల్లాలో క్రైస్తవ ప్రజల ఇబ్బందులు గుర్తించే విధంగా లేరన్నారు.జిల్లాలో క్రైస్తవుల ఐక్యత చాటి చెప్పడానికి ఇదో గొప్ప అవకాశమని సంఘ కాపరులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా యుసిఐ అధ్యక్షులు రెవ,ఆళ్ళ ప్రభుకుమార్,యుసిఐ అధికార ప్రతినిధి రెవ మనోహర్,కార్యదర్శులు డేవిడ్,యిర్మియా, జోసెఫ్,కమిటీ సభ్యులు ఇశ్రాయేలు, ప్రభు, చరణ్, రవి, థామస్, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల యూసిఐ నాయకులు పాల్గొన్నారు.

## దోమల లేని నగరంగా నారాయణ అజెండా



**నెల్లూరు మార్చి 29, ప్రభాత వార్త - వైద్యం :** దోమల రహిత నగరంగా, నగరాన్ని తీ ర్చి దిద్దడమే నారాయణ అ జెం డాని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నా రాయణ సతీమణి రమాదేవి తెలిపారు. శుక్రవారం నగరం లోని 15, 42వ డివిజన్లలోని నందనం పార్కు, పుట్టవీధి తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ -భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ నగర అభ్యర్థిగా నారాయణని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకి సైకిల్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఏ డివిజన్‌కి వెళ్ళినా దోమల సమస్య అధికంగా ఉందని, దానిని వెంటనే పరిష్కరించాలని, నా దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. నారాయణ ప్రధాన అజెండా కూడా దోమలు లేని నగరంగా తీర్చిదిద్దడమేనన్నారు. ఆయన మాటలు చెప్పే వ్యక్తి కాదని, పని చేసి చూపించే వ్యక్తన్నారు. నగరాభివృద్ధి జరగాలంటే నారాయణ గెలిపించుకోవడం ఒక్కటేనని స్థానికులు చెపుతున్నారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో మేము మాట చెప్పామంటే ఆ మాటకి కట్టుబడి ఉంటామంటున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గునుకుల విజయలక్ష్మి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన ధర్మవరం



**నెల్లూరు మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం :** టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని గుప్తాపార్కు 42వ డివిజనులోని ధర్మవరం సుబ్బారావు టీడీపీ కార్యాలయంలో, ఆ పార్టీ జెండాని టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ పార్టీ, డిల్లీ పెద్దల అహంకారంతో తెలుగు ప్రజలు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారన్నాడు. తెలుగుజాతి ముద్దుబిడ్డగా తెలుగువాడంటే ఏమిటో వారికి రుచి చూపించాడన్నాడు. ఫలితంగా 1982 మార్చి 29న టీడీపీని ప్రకటించి ఒక చారిత్రక ఘట్టానికి ఎన్టీఆర్ నాంది పలికాడన్నాడు. నేడు ఆయన అడుగుజాడల్లో చంద్రబాబు నడుస్తూ బడుగు, బలహీనవర్గాల వారికే కాక, అన్ని సామాజిక వర్గాలని అభివృద్ధే ధ్యేయంగా చంద్రబాబు, లోకేష్‌లు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతారావు, డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, ఎనికిపాటి చెంగయ్య, కేసీ భాస్కర్, కేపి రాజ, ఏ రత్నం, పెంచలయ్య, పద్మాబాయి, సారిక, సిద్ధకళాచారి, ఈశ్వరి, మురళీధర్‌రెడ్డి, మునికుమార్, మునిశేఖర్, కంచి కృష్ణ, కేతన్, హరీష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామాక్షి తల్లికి ప్రత్యేక పూజలు

విడవలూరు,మార్చి 29,ప్రభాతవార్త:విడవలూరు కామాక్షి నగర్ కాలనీలో వెలిసియున్న శ్రీ కామాక్షి తల్లికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం అమ్మవారికి కుంకుమార్చన అభిషేకం వివిధ రకాల పూలమాలతో అలంకరించారు.దీంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.రాత్రి అమ్మవారికి పూల అలంకరణ చేశారు.భజన భక్త మండల వారిచే భజన భక్తి గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమాలకు ఉదయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## సోమిరెడ్డి జీవితం సర్వేపల్లికే అంకితం



**ముత్తుకూరు,మార్చి29,ప్రభాతవార్త :** సోమిరెడ్డి జీవితం సర్వేపల్లికే అంకితమని సర్వేపల్లి నియోజకవర్గ టిడిసి సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లోని ఎస్టీ కాలనీ,బీసీ కాలనీలో ఎన్ని కల ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన జీవితాన్ని సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అకింతంచేశారని,సర్వేపల్లి నియో జకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి తనయుడైన రాజగోపాల్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారని, టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబో తుందని అన్నారు.సోమిరెడ్డి సర్వేపల్లి నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి ఎవ్వరూ చేయలేదన్నారు.ఈ సారి ఖచ్చితంగా సోమిరెడ్డిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిచేలా కృషి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మో హన్‌రెడ్డి, నాయ కులు బొనిగి ఆనందయ్య,వేగుల కోదండరామయ్య, మల్లికార్జు నయాదవ్, మునిరెడ్డి, అక్కయ్య గారి ఏడు కొండలు, మైనార్టీ నాయకులు అబ్దుల్ షఫీఉల్లా, ఆలిముత్తు, బిజెపి మండల అధ్యక్షులు సంతప్ కు మార్, జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్‌నాయుడు, రాగాల శివకృష్ణ, మణి,యల్లయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవాలు



విడవలూరు,మార్చి 29,ప్రభాతవార్త: మండల కేంద్ర టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఎన్టీఆర్ చిత్రపటానికి చెముకుల శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించి జండా ఎగరవేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సామాన్యుల రాజ్యాధికారం కోసం సమసమాజం స్థాపన కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టడం జరిగింది అని తెలిపారు.అదేవిధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన తొలి ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ అయితే రాష్ట్రంలో అన్ని మండలాలను ఏర్పాటు చేసి అధికార వికేంద్రీకరణ చేసి ప్రజల అభివృద్ధికి సహకరించిన ప్రభుత్వం టిడిపి అని కొనియాడారు.

# చంద్రబాబునాయుడు పర్యటన దృశ్యమాలిక



















## దాతృత్వానికి నిర్వచనం వేమిరెడ్డి దంపతులు



**బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త :** రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, జిల్లా అభివృద్ధి చెందాలంటే ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ,కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎమ్మెల్యే కావాలని జిల్లా టిడిపి రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమార్తె వేమిరెడ్డి నీలిమారెడ్డి,కోడలు అయిషారెడ్డి లతో కలిసి విలేకర్లతో ఆయన మాట్లాడుతు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దాతృత్వానికి నిర్వచనం అని ప్రశంసించారు. అటువంటి వారిని గెలిపించుకుంటే కోవూరు నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలందరు ఆలోచించి వేమిరెడ్డి దంపతులను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరు చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు దయాకర్‌రెడ్డి,నెల్లూరు ద్వారకనాద్‌రెడ్డి,నెల్లూరు పూర్ణిమరాధ, బండ్ల కొండయ్య, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,జూగుంట పురుషోత్తమ్,కోవూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు జూగుంట స్నేహలత,తిరివీధి రాధాకృష్ణయ్య, వల్లూరు శ్రీనివాసులు ,నాగసాయి, జనసేన మండలాధ్యక్షులు మాదవ్,ప్రసాద్, తెలుగుదేశం ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సోదరుడి గెలుపు కోసం పసుపులేటి ప్రచారం



**బిట్రగుంట, మార్చి 29 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో కావలి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన సోదరుడు పసుపులేటి సుధాకర్‌రావును శాసనసభ్యులుగా గెలిపించేందుకు ఒకసారి అవకాశం కల్పించాలని సుధాకర్‌రావు సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బోగోలులోని వ్యాపారస్తులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా తన సోదరుడు గెలిస్తే నియోజకవర్గాన్ని కనకపట్నంగా తీర్చిదిద్దుతాడని ఒకసారి అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. అంతేకాకుండా కరోనా కష్టకాలంలో నియోజకవర్గానికి అండగా వుండి సేవా కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన వెంట పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పసుపులేటి చెంతకు చేరిన టిడిపి నేత మోడేపల్లి



**కావలి రూరల్, మార్చి 29 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిఎస్ఆర్ ఛారిటుబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ చెంతకు కావలి 21వ వార్డు టిడిపి నేత మోడేపల్లి వేణుగోపాల్, మరి కొందరు చేరారు. టీం పసుపులేటి వార్డు ఇన్‌చార్జ్ కోట వెంకట్ ఆధ్వర్యంలో వారు చేశారు. మేడేపల్లి వేణుగోపాల్‌కు పసుపులేటి సుధాకర్ కండువ కప్పి ఆయన చెంతకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోడేపల్లి మాట్లాడుతూ పసుపులేటి సుధాకర్ గెలుపుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అనంతరం పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గ ప్రజలు నాపై చూపుతున్న అభిమానం మరువలేనిదన్నారు. రానున్న ఎన్నికలలో నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్దంగా వున్నారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ఈ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలలోకి రావాలని తనకు ఆహ్వానం పలకడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో టీం పసుపులేటి సభ్యులు, పసుపులేటి అభిమానులు పాల్గొన్నారు.

## నాగరత్నం యాదవ్‌ను ఘనంగా సత్కరించిన అళహరి



**కావలి రూరల్, మార్చి 29 ప్రభాతవార్త** కృష్ణా, పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు నాగరత్నం యాదవ్‌ను శుక్రవారం కావలి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికుల సమక్షంలో కావలి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పూలబొకేను అందజేశారు. అనంతరం నెల్లూరు జిల్లా వీరమహిళ నాగరత్నం యాదవ్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ పెద్ద పార్టీ కార్యాలయాన్ని పెట్టారన్నారు. అందరికి మేలు జరగాలనే ఉద్దేశంతో పార్టీ అధిష్టానం దృష్టికి ఇక్కడ పరిస్థితులు అన్ని తెలియజేస్తూ పార్టీ కోసం అళహరి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కావలి నియోజకవర్గ వీర మహిళలు ఒక కమిటీ వేసుకుని దానిని సెంట్రల్ కార్యాలయంకు పంపడం జరుగుతుందన్నారు. అళహరి సుధాకర్ మాట్లాడుతూ నాగరత్నం యాదవ్ జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి జిల్లా మొత్తం కష్టపడి తిరుగుతూ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తున్నారన్నారు. పార్టీ అధ్యక్షులు ఆమె శ్రమను గుర్తించి పదవిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావలి నియోజకవర్గ వీర మహిళలకు అండగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు కందుల కవిత, కొప్పల లక్ష్మి, జనసేన నాయకులు కృష్ణయ్య, సుధీర్, మస్తాన్, కొండయ్య, ఆలా శ్రీనాథ్, వెంకయ్య, యం.శ్రీను, పసుపులేటి బాలు, శీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల పేదల ఆకలి తీరుస్తున్న ఆదర్శ దంపతులు



**కావలి రూరల్, మార్చి 29 ప్రభాతవార్త :** నెల్లూరుకు చెందిన సంయుక్త సేవా సంస్థ శాశ్వత దాతలైన కె.శ్రీనివాసరావు, ఎన్.సి. లలిత దంపతుల కుమారుడు స్వర్గీయ జై సాయిరామ్ భావన్ జ్ఞాపకార్థం సంయుక్త సేవా సంస్థ ద్వారా కావలి సమీపంలోని బుడమగుంట గిరిజన ప్రాంతంలో వున్న గిరి జనులకు శుక్రవారం బిర్యానీ ప్యాకెట్లు, అం టిపండ్లు,స్వీట్లు అందజేశారు. ఈ సంద ర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగ పట్నం సురేంద్ర మాట్లాడుతూ దాతలు కె. శ్రీనివాసరావు, లలిత దంపతుల కుమారుడు జైసాయిరామ్ భావన్ దివంగతులై కొన్ని సంవత్సరాలు గడి చినా ఆయన జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ప్రతి నెల 29వ తేది ఎక్కడో ఒక చోట పేదల ఆకలి తీరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. పేదల ఆకలి తీర్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. జైసాయిరాం భావన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునిని ప్రార్దిస్తున్నానని తెలిపారు.

## పేరం ఆధ్వర్యంలో చంద్రబాబు సభకు తరలిన టిడిపి శ్రేణులు



**వరికుంటపాడు, మార్చ్29, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగ శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరులో నిర్వహించిన ప్రజా గళానికి ఉమ్మడి అభ్యర్ది కాకర్ల సురేష్ సూచనమేరకు గణేశ్వరాపురం యువ నాయకుడు పేరం సుదాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బారీ జన సందోహంతో తరలివెళ్ళారు. పేరం అనుచరులు యువకులు అభిమానులు ప్రత్యేక వాహనాలలో షుమారు 150మంది ఈసభకు తరలివెళ్ళారు. ఈసందర్బంగ కాకర్ల,చంద్రబాబు వర్దిల్లాలంటునానాదాలతో హోరెత్తించారు. అనంతరం పేరం సుదాకార్‌రెడ్డి మాట్లాడుతు ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్ది కాకర్ల సురేష్ అత్యదికమెజారిటితో గెలిపించడమే లక్ష్యంగ అదినేత చంద్రబాబు నాయుడు ప్రజాగళాన్ని నిర్వహిస్తున్నారని ఈసభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు తరలివెళుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోవూరు, మార్చి29పభాతవార్త :** కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరానపటు చేసిన సమావేశంలో కోవూరు పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం మహిళల హక్కుల కోసం ప్రపంచ పటంలో తెలుగోడి కీర్తి ప్రతిష్టలను చాటి చెప్పిన ఏకైక నాయకుడు దివంగత నేత ఎన్టీఆర్ అన్నారు.. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజలకు సేవ చేసే పార్టీ టీడీపీయే అన్నారు. సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజలే ముందు అన్న చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. టీడీపీ అభ్యర్థిగా పనిచేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించేందుకు నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఎన్నికల్లోకి రాకముందే వారు ఊహించని విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని అటువంటి వారు ప్రత్యక్ష రాజకీయాలకు వస్తే ఏ విధంగా ఉంటుందో ప్రజలు ఊహించుకోవాలన్నారు. 1982 నుంచి ఇప్పటివరకు పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటున్న ఏకైక పార్టీ టీడీపీయే అన్నారు. వైసీపీ ఇప్పటివరకు దాచుకోవడం, దోచుకోవడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీనివాసులురెడ్డి చేసిన అభివృద్ధే తప్ప ఈ ఐదేళ్లలో ప్రసన్నకుమార్‌రెడ్డి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఎన్నికల్లో గెలుస్తారా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. మహిళలు అంటే ఆయనకు కొంచెం కూడా గౌరవం లేదని, వరసకు చెల్లెలు అయిన ప్రశాంతిరెడ్డిని ఇష్టానుసారంగా మాట్లాడడం ఆయన వ్యక్తిగతకే వదిలేస్తున్నామన్నారు. కోవూరు గ్రామ సర్పంచ్ విజయ వైసీపీ పార్టీ పట్ల విసిరిపోయి తెలుగుదేశం పార్టీలో చేరితే ఆమె పట్ల, ఆమె కుటుంబం పట్ల సోషల్ మీడియాలో తమ ఇష్టానుసారంగా ట్రోల్ చేయడం వైసీపీ నేతలకు తగదన్నారు. కులం పేరుతో మరీ ఇంత దిగజారుడు తనంగా ట్రోల్ చేయడం ఎంతవరకు సబబని, ఆమెకు, ఆమె కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెండాను ఆవిష్కరించి 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఆదాల శివారెడ్డి, సుబ్బానాయుడు, మాజీ సర్పంచ్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, నాటకరాణి వెంకట్, జహంగీర్, మసూద్, సాధిక్ ఉయ్యూరు వేణు, బాలరవి, వెంకటేశ్వర్లు, ఇమామ్ బాషా, డి. విజయ్‌బాబు, రవీంద్రరెడ్డి, పి. మధుసూదన్‌రావు, శ్యామ్, హరి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం రేట్లు ఆశాజనకం



**కోవూరు, మార్చి 29ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో 70 శాతం వరకు వరికోతలు పూర్తికావడం జరిగిందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం జరుగుతున్న వరి కోతలను మండల వ్యవసాయాధికారి ఇందిరావతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీపీటీ 5204 దిగుబడులు ఆశా జనకంగా ఉన్నాయన్నారు. మార్కెట్ ధర కూడా పుట్టికి 22 వేల నుంచి 23 వేల రూపాయలు వస్తుందన్నారు. అదేవిధంగా కేఎన్ఎం 1638 రకం పుట్టి ధన 22 వేలు వరకు ఉందన్నారు. దీంతో ఈ ప్రాంత రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులు ప్రస్తుతం వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించి పురుగుమందులు, తెగుళ్ల మందులు పిచికారి చేసే విషయంలో ముందుకు సాగి ఉంటేరైతుకు మరింత ఆదాయం పెరిగేదన్నారు. ప్రస్తుతం ఎండలు బాగా ఉన్నందున రైతులు ధాన్యాన్ని నిల్వ ఉంచుకుని అమ్ముకుంటే మరింత లాభం వచ్చే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ చైతన్య, రైతులు ఎన్ రామ్మూర్తి, వి. మల్లికార్జున్‌రెడ్డి, మురళి, కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## కోవూరు వైసీపీ సర్పంచ్ దేశంలో చేరిక



**నెల్లూరు మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం:** కోవూరు పట్టణ ప్రథమ పౌరురాలు, వైసీపీ గ్రామ సర్పంచ్ వై. విజయ, మరో ముగ్గురు వార్డు సభ్యులు వైసీపీ పార్టీకి గుడ్‌బై చెప్పి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి పూర్తిస్థాయిలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో వీరి చేరికకు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ కీలకపాత్ర పోషించారు. వార్డు సభ్యులు ఇంతా విజయ, పి. కృష్ణవేణి, పద్మ, తదితరులు టీడీపీ కండువా కప్పుకు న్నారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి. సీనియర్ వార్డు సభ్యులు గాదిరాజు అశోక్‌కుమార్, దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిచ్చిక మధుసూదన్‌రావు, మరో వార్డు సభ్యుడు వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవిచంద్ర మనోహర్, శ్రీరాములు, తదితరులు ఉన్నారు. కోవూరు వైసీపీలో పార్టీకి తొలిదెబ్బ కోవూరు వైసీపీలోఆ పార్టీకి తొలిదెబ్బ తగిలింది. గ్రామ సర్పంచ్‌గా ఉంటున్న ముగ్గురు వార్డు సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరడంతో వైసీపీలోని కొందరు నేతలు జీర్ణించుకోలేకున్నారు. దీంతో ఆమెపై, ఆమె కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో కులం పేరుతో విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు. ఈ సంఘటన కోవూరులో చర్చనీయాంశంగా మారింది.

## నేడు పోటాపోటీగా అభ్యర్థుల ప్రచారాలు



**మనుబోలు, మార్చి 29, ప్రభాతవార్త :** మండలంలో శనివారం వైకాపా అభ్యర్ధి, రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, టీడీపీ అభ్యర్ధి మాజీ మంత్రి వర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వర్వేరు గ్రామాల్లో పోటాపోటీగా ప్రచారానికి విచ్చేస్తున్నారు. మధ్యాహ్నం 3గంటలకు కాకాణి గోవర్ధన్‌రెడ్డి బండేపల్లి, జట్లకొండూరు గ్రామానికి విచ్చేస్తారు. ఈ రెండు గ్రామాల్లో సర్పంచ్ ఆవుల వెంకటరమణయ్య, ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహిస్తారు. అలాగే పిడూరు గ్రామంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మధ్యాహ్నం 4గంటలకు విచ్చేసి రోడ్ షో నిర్వహిస్తారని పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆ గ్రామ టీడీపీ నాయకులు తిక్కవరపు శ్రీధర్‌రెడ్డి, తిక్కవరపు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్ షోలో పాల్గొంటారని గాలి రామకృష్ణారెడ్డి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే



**మనుబోలు, మార్చి 29, ప్రభాతవార్త :** మండలంలో శుక్రవారం పలు చర్చిల్లో, ప్రార్ధన మందిరాల్లో గుడ్‌ఫ్రైడే ప్రత్యేక ఆరాధనలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రీస్తు పూర్వం 2024 సంవత్సరాల క్రితం ఇదే రోజు గోల్‌కత కొండమీద ఏసుప్రభువును ఆనాటి రోమా ప్రభుత్వం ప్రధాన యాజకులు, శాస్త్రులు, పరిశయులు ఆరోపణలు మేరకు సిలువ వేస్తారు. తమ పాపాల విమోచన కొరకు ఏసు ప్రభువు సిలువపై మరణించడాన్ని ఆనాటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా గుడ్‌ఫ్రైడేగా క్రైస్తవలోకం ఆరాధిస్తుంది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం అన్ని దేశాల్లో గుడ్‌ఫ్రైడే(శుభ శుక్రవారం)ను క్రైస్తవులు జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పలు చర్చిల్లో, ప్రార్ధన మందిరాల్లో గుడ్‌ఫ్రైడే ప్రత్యేక ఆరాధనలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శిలువపై ఏసుప్రభువు పలికిన ఏడు మాటలను పాస్టర్లు బోధించారు. గుడ్‌ఫ్రైడేకు ముందు 40 రోజుల నుంచి క్రైస్తవులు శ్రమలు దినాలు పాటించి నేటితో ముగిస్తారు. ఈ 40 రోజులు పలువురు క్రైస్తవులు ఉపవాస దీక్షలు ఉంటారు. ఎలాంటి శుభకార్యాలు, పెళ్లిళ్లు, నూతన గృహప్రవేశాలు, కొత్తవాహనాలు కొనుగోలు వంటివి జరుపుకోరు. క్రిస్మస్ తరువాత క్రైస్తవులకు గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలు అతి ముఖ్యమైనవి, అందులో భాగంగా బుజబుజ నెల్లూరులో రెవ.పాస్టర్ కూరపాటి స్టాన్లీ ప్రత్యేక బోధన చేశారు. అలాగే మనుబోలులో పీటర్ పాల్ కోదండరామపురంలో, పాస్టర్ ఫ్రాంక్లిన్, వెంకన్నపాలెంలో శేషయ్య, కాగితాలపూర్‌లో పాస్టర్ మధు, పిడూరులో మనోహర్ పాల్, గురవిందపూడిలో స్వామిజి, పాస్టర్లు తమ చర్చిల్లో గుడ్‌ఫ్రైడే ప్రార్ధనలు, ఆరాధనలు జరుపుకున్నారు. మధ్యాహ్నం 11గంటల నుండి 3గంటల వరకు గుడ్‌ఫ్రైడే ఆరాధనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## సరస్వతి విగ్రహాన్ని పరిశీలించిన తెలంగాణ జేసీ రాజా విక్రమ్‌రెడ్డి



**కోవూరు, మార్చి 29ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఇటీవల పచ్చిపాల రామనాథమ్మ ట్రస్టు ద్వారా నిర్మించిన సరస్వతి దేవి మందిరాన్ని తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పచ్చిపాల రాజా విక్రమ్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాన్ని పరిశీలించి కొన్ని సూచనలను చేశారు. ప్రస్తుతం విగ్రహం చుట్టూరా ప్రత్యేకంగా స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసేలా ట్రస్టు కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి చొరవ తీసుకున్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**కోవూరు, మార్చి 29ప్రభాతవార్త :** కోవూరులోని శారాబిలాక్ మెమోరియల్ సెటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ఆరాధనా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి డి. రాజేష్ గుడ్ ఫ్రైడే విశిష్టతను సమావేశంలో పాల్గొన్న భక్తులకు వివరించారు. సర్వమానవాళి పాప విమోచనకు పరిశుద్ధుడైన ఏసుప్రభువు ప్రజల కోసం రక్తాన్ని శిలువులో దారపోసి ప్రాణాలు విడిచిన రోజునే గుడ్‌ఫ్రైడే అంటారన్నారు. ఈ సందర్భంగా పలువురు గుడ్ ఫ్రైడేకు సంబంధించిన పలు విషయాలను విశదీకరించారు.

## లేగుంటపాడులో వైసీపీ ఎన్నికల ప్రచారం



**కోవూరు, మార్చి 29ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో గునుపాటి ప్రసాద్‌రెడ్డి, గునుపాటి మిత్రారెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి విజయ సాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్న కుమార్ రెడ్డిలను గెలిపించాలని కోరుతూ ర్యాలీ, ఎ న్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ మరలా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నేతలు , కార్య కర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాలు చేపట్టారు.

## ముమ్మరంగా తనిఖీలు- రూ.13లక్షల 2వేల నగదు పట్టివేత



**సైదాపురం, మార్చి 29, ప్రభాతవార్త :** త్వరలో రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సైదాపురంలో ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు నందు ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తుండగా వాహనాల్లో రూ.13లక్షల 2వేలు నగదును పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్‌కుమార్ మాట్లాడుతూ గూడూరు నుంచి సైదాపురం వైపుగా గొర్రెల లోడ్‌తో ఐదు వాహనాలు వస్తుండగా వాటిని తనిఖీ చేయడంతో ఎటువంటి అనుమతులు లేకుండా రూ.13లక్షల 2వేలు రూపాయలు నగదు తీసుకొని వెళ్తుండగా పట్టుకుని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దీంతో రిటర్నింగ్ ఆఫీసర్‌కు సమాచారం అందించడం జరిగిందని, స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా ట్రెజరీకి అప్పగిస్తామని అన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా మద్యం, నగదు తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి



**సైదాపురం, మార్చి 29, ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ తెలిపారు. మండల పరిధిలోని దాడిశెట్టిపల్లి, పెరుమాళ్ళపాడు గ్రామాల్లో శుక్రవారం నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ సమక్షంలో దాడిశెట్టిపల్లి గ్రామంలో సుమారు 20వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. దీంతో ఆమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆయనను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తానంకి నానాజి, తిరుపతి రైతు పార్లమెంటు ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, పెమ్మసాని దిలీప్‌చౌదరి, పార్టీ ఉపాధ్యక్షులు నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రాజు, వరికొండ సురేంద్ర, వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, రమణయ్య నాయుడు, పార్ధసారది నాయుడు, సుబ్రహ్మణ్యంనాయుడు, దశయ్యానాయుడు, శ్రీనివాసులునాయుడు, హరినాథ్‌రెడ్డి, బోయిన రమేష్, వెంకటేశ్వరనాయుడు, కోటయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

